# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

ధరణి
తెలంగాణ ప్రభుత్వం

# ధరణిని ఎత్తేస్తే కొట్లాటలు.. కేసులే!

## రైతులు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి

- పాస్ పుస్తకాల్లో పట్టాదారు ఒకరు, కబ్జాదారు మరొకరుగా నమోదు
- నాడు మాన్యువల్ పహాణీ పేరుతో పైరవీ కారులదే రాజ్యం
- నాటి సాఫ్ట్‌వేర్ వెబ్ ల్యాండ్‌లోని డేటాను ఆపరేటర్లు మార్చే అవకాశం
- రిజిస్ట్రేషన్ అయిన భూమికి పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు నెలల తరబడి సమయం
- నేడు ధరణితో పది నిమిషాల్లో పట్టా.. పోర్టల్‌లో పట్టాదారు కాలమే ఫైనల్

క్షేత్రస్థాయిలో భూమి అనుభవదారు ఒకరు.. రికార్డుల్లో పట్టాదారు మరొకరు.. కబ్జాదారు ఇంకొకరు. పహాణీ కథ ఒకటి.. ఆర్వోఆర్ కథ ఇంకొకటి.. ఇది నాటి రెవెన్యూ రికార్డుల పరిస్థితి. వీఆర్వో మారిందంటే కబ్జా కాలంలో పేర్ల మార్పులు..పాస్ పుస్తకాల్లో భూమి హెచ్చుతగ్గులు..ఎకరికి డబ్బు లేదా పలుకుబడి ఉంటే రికార్డుల్లో వారిదే ఆధిపత్యం. ఫలితంగా భూమి తమదంటే తమదని పోలీస్ స్టేషన్‌లో గొడవలు.. కోర్టుల్లో దావా(కేసు)లు. రెవెన్యూ అధికారికి తెలియకుండానే వెబ్ ల్యాండ్ వెబ్‌సైట్‌ను ఆపరేటరే మార్చే అవకాశం ఉందంటే ఆ రికార్డుల పరిస్థితి ఏంటో అర్థమవుతుంది. ఇలాంటి రికార్డులను ప్రక్షాళన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులపై తాసీల్దార్‌కు మాత్రమే పూర్తి అవకాశం కల్పిస్తూ పది నిమిషాల్లో భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా ధరణినిని తీసుకొచ్చింది. దాంతో వివాదాలు లేకుండా రైతులు తమ భూములపై హక్కులు పొందుతున్నారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని, ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొచ్చి మళ్లీ పాత పద్ధతే అమలు చేస్తామని పార్టీ నాయకులు చెప్పడం రైతులకు ఆందోళన కలిగిస్తున్నది.

– నల్లగొండ, నవంబర్ 21

### నాటి పహాణీలో 32 కాలమ్స్

పహాణీ భూమి వివరాలతో కూడిన ప్రధాన రికార్డు. ఇందులో ఏ గ్రామం.. ఏ సర్వే నంబర్.. ఏ రైతు భూమి ఎక్కడ ఉంది అనే వివరాలు ఉంటాయి. అలాంటి రికార్డుల్లో 32 కాలమ్స్ ఉండేవి. పహాణీలో పట్టాదారు కాలంతో పాటు కబ్జాదారు, వ్యవసాయానికి యోగ్యమా..కాదా, భూమి శిస్తు ఉందా? లేదా? లాంటి అంశాలతో అనేక అనవసరమైన కాలమ్స్ కలిపి 32 ఉండేవి. దాంతో భూమి పట్టా ఒకరి పేరు మీద.. కబ్జా మరొకరి పేరుమీద ఉండేది. వీఆర్వో మారిండంటే చాలు డబ్బులకో లేదా అధికార బలానికో ఆ రికార్డుల్లో మార్పులు చేర్పులు జరిగేవి. అంటే రికార్డులు అధికారులను బట్టి మారుతుండేవి. రెవెన్యూ అధికారిక వెబ్‌సైట్ అయిన వెబ్‌ల్యాండ్‌లో అన్ని భూముల వివరాలు, పట్టాదారుల వివరాలు నమోదు చేస్తుండగా ఆ వెబ్‌లాండ్‌లో భూమి ఎక్కువ లేదా తక్కువ వంటివి ఆపరేటర్ కూడా మార్చే చేసే అవకాశం ఉందంటే ఆ వెబ్‌సైట్ ఎంత వెసులుబాటో అర్థమైతుంది.

### రిజిస్ట్రేషన్ చేసుకున్నా భూ మార్పిడికి కష్టాలు

ధరణి అమలుకు ముందు భూమి రిజిస్ట్రేషన్లు ఆఫీసుల్లో చేసుకుంటుండగా పాస్ పుస్తకాలు మాత్రం రెవెన్యూ అధికారులు ఇచ్చేవారు. రిజిస్ట్రేషన్ అనంతరం వీఆర్వోకు డాక్యుమెంట్స్ ఇచ్చి మ్యూటేషన్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వమంటే నెలల తరబడి కొంద రైతే ఏండ్ల తరబడి తిప్పించుకునేవారు. ఆ తర్వాతైనా చేయి తడపనిదే పుస్తకమొచ్చేది కాదు. దానికి తోడు పహాణీల్లో పట్టాదారు, కబ్జాదారు కాలంలో పాత పేర్లే పునరావృతం అయ్యేవి. దాంతో పట్టాదారు ఒకరు, కొన్నది మరొకరు, కబ్జాదారు ఇంకొకరు. ఈ వివాదం పరిష్కరించుకునేందుకు పోలీస్ స్టేషన్లు, కోర్టు చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఉండేది. వీఆర్వోలకు అవగాహన లేక రికార్డులు అప్‌డేట్ చేయకపోవడం వల్ల కూడా భూ తగాదాలు జరిగేవి.

### ధరణితో పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్, మ్యూటేషన్..

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో భూమిని పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ చేసి మ్యూటేషన్ చేసి పాస్ పుస్తకాలు ఇస్తున్నారు. ఇది కూడా తాసీల్దార్ పరిధిలోనే ఉండడంతో అమ్మకందారు పాస్ పుస్తకం ఆధారంగా భూమి వివరాలు ధరణి వెబ్‌సైట్‌లో చూసి రిజిస్ట్రేషన్ అనంతరం అమ్మిన వ్యక్తి పుస్తకం నుంచి ఆ భూమి తొలగించి కొన్న వ్యక్తి పేరుతో నమోదు చేసి కొత్త పుస్తకం ఇస్తున్నారు. ఇది కూడా పది నిమిషాల్లోనే పూర్తవుతున్నది. వీఆర్వోలతో పని లేకపోవడం..రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు పోవడం వంటి బాధలు తప్పడంతో సమయం, డబ్బులు ఆదా అవుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ధరణి కాంగ్రెస్ నాయకులకు మింగుడుపడడం లేదు



కాంగ్రెస్‌కు అధికారంలోకి వస్తే దొంగల చేతికి తాళాలు ఇచ్చినట్టే అవుతుంది. ధరణి పోర్టల్ ద్వారా అరగంటలలో భూమి రిజిస్టేషన్ చేసుకోవచ్చు. 15 రోజుల్లో పాసుబుక్కు ఇంటికి వస్తది. ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన పని లేదు. మన వేలిముద్ర వేస్తేనే పోర్టల్ ఓపెన్ అవుతుంది. రెవెన్యూ రికార్డులు భద్రంగా ఉన్నాయి. పటేల్ పట్వారి వ్యవస్థ ఉన్నప్పుడు ఎవ్వరి భూములు ఎవ్వరికి రాశారో తెలియని పరిస్థితి. ధరణి వచ్చాకే భూములకు భద్రత పెరిగింది. కాంగ్రెస్ ధరణి తీసేసి భూమాత పోర్టల్ తెస్తానంటుంది. రెవెన్యూ రికార్డుల్లో కౌలుదారులు, అనుభవదారుకాలం పెడతానంటుంది. అదే జరిగితే రైతు బతుకు ఆగం అవుతుంది. ఇలా రైతులకు ఇబ్బందులు చేసే రేవంత్‌రెడ్డి వాఖ్యలు సరైనవికావు. మా ఓటు బీఆర్ఎస్‌కే వేస్తాం. గతంలో రైతులు రిజిస్టేషన్ల కోసం ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న రిజిష్టర్ కార్యాలయ చుట్టూ తిరగాల్సి వచ్చేది. సీఎం కేసీఆర్‌తోనే ఆ ఇబ్బందు తప్పాయి. ధరణి పెట్టడం కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడడం లేదు. ధరణి పోర్టల్‌ను తీసేస్తామంటున్న కాంగ్రెస్‌ను రైతులందరం బొందపెట్టాలి.

– నిమ్మల శంకర్ యువరైతు, కొలనుపాక, ఆలేరు రూరల్

### ధరణి పోర్టల్ పోతే భూమిపై హక్కును కోల్పోతాం



ఒక్కప్పుడు భూమి రిజిస్ట్రేషన్ కోసం చాలా ఇబ్బంది పడ్డాం. ఎవుసం చేసే వీలు లేకుంటే ఇతరులకు కౌలు ఇచ్చేది. పట్టదారు పాసుపుస్తకంలో కౌలుదారు కాలంలో పేరు ఎక్కించుకునేది. రాత్రికి రాత్రే కౌలుదారు యజమాని అయిపోయేవాడు. వారితో కొట్లాటలు, గోడవలు ఉండేది. ఊరిలో నలుగురు పైరవీకారులు రంగంలోకి దిగి డబ్బులు దండుకునే వాళ్లు. పైసలు ఆశపడి అప్పటి వీఆర్వోలు వారికి సహకరించేది. ఇష్టమొచ్చిన్నట్టుగా వ్యవహరించేది. ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చిన తరువాత సమస్యలు ఆగిపోయాయి. ఒకే ఒక అన్‌లైన్ రెవెన్యూ రికార్డును తీసుకొచ్చింది. భూముల క్రయవిక్రయాలు పూర్తిగా డిజిటల్ పద్దతిలో సాగుతుండడం, వెంటనే రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ జరిగిపోతున్నాయి. ధరణిలో ఉన్న రికార్డులో మార్పులు, చేర్పులు చేసే అధికారాన్ని కిందిస్థాయి అధికారులకు లేకుండా చేసింది. వారి ఇష్టారాజ్యానికి చరమగీతం పాడింది. ఏకంగా వీఆర్వో వ్యవస్థను సీఎం కేసీఆర్ రద్దు చేశారు. ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ధరణిని ఎత్తివేసి మళ్లీ వీఆర్వో వ్యవస్థ, కౌలుదారు కాలాన్ని తీసుకువచ్చేందుకు కుట్ర చేస్తున్నది. ఇప్పుడున్న ధరణి పోర్టల్ పోతే మాకు భూమిపై ఉన్న హక్కును కోల్పోతాం. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోం. ఖచ్చితంగా ఆ పార్టీని ఓడిస్తాం.

– వంటేరు ఇంద్రసేనారెడ్డి, రైతు, మాసాయిపేట, యాదగిరిగుట్ట

### ధరణి తీసేయడం అంటే రైతులను ఇబ్బంది పెట్టడమే..



ధరణి పోర్టల్‌తో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. 24 గంటల్లో భూముల రిజిస్ట్రేషన్ అవుతుంది. ఇప్పుడు రైతులకు ఎలాంటి కష్టాలు లేవు. కాంగ్రెస్ పాలనలో పట్వారీ వీఆర్వో వ్యవస్థతో అధికారులు లంచాలు తీసుకొని నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పించుకునేవారు. ధరణి రాకతో నేరుగా భూమార్పిడి జరుగుతుంది. ఎవరికి లంచాలు ఇవ్వాల్సిన పనిలేదు. బీఆర్ఎస్ రైతు బంధు, రైతు భీమా అందిస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసేసి భూమాత పోర్టల్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం రైతులను ఇబ్బంది పెట్టడమే అవుతుంది. మళ్లీ వీఆర్వో వ్యవస్థ కొనసాగుతుంది. లంచాలు ఇవ్వనిదే పని కాదు. ధరణినే ముద్దు భూమాత వద్దు. ధరణిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి.

– కందాల సుధాకర్‌రెడ్డి, రైతు, భీమనపల్లి, భూదాన్‌పోచంపల్లి

### ధరణి లేకుంటే లంచం ఇస్తే కాని పని కాదు



నేను లారీ డ్రైవర్‌గా పని చేస్తూ వ్యవసాయం పనులు చూసుకుంటాను. 2013 సంవత్సరంలో అప్పు చేసి నారాయణపురంలో మూడు ఎకరాల పొలం కొన్నాను. పొలం అమ్మిన వ్యక్తికు అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు చెల్లించాను. రిజిస్ట్రేషన్ తరువాత రూ.2లక్షలు చెల్లిస్తానని పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నాను. రిజిస్ట్రేషన్‌కు సమయంలో భూ యజమాని కుటుంబ సభ్యులు వచ్చి అడ్డుకున్నారు. పెద్దల సమక్షంలో కూర్చొబెట్టి మాట్లాడి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. రిజిస్ట్రేషన్ అఫిసులో దళారీకి 8 వేలు చెల్లించా. 2014లో పట్టా పాస్ పుస్తకం కోసం తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయాను. సారు అప్పు చేసి భూమి కొన్న.. పాస్ బుక్కు ఇప్పించమని వేడుకున్నా ఏ అధికారి పట్టించుకోలేదు. చివరకు వీఆర్వో, మిగతా అధికారులకు రూ.20 వేల వరకు లంచం చెల్లించాను. 2014లో రిజిస్ట్రేషన్ పూర్తయితే సంవత్సరం తరువాత పాసు పుస్తకం చేతికి వచ్చింది. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ ప్రారంభించిన తరువాత 2022లో జనగాం గ్రామంలో ఎకరం భూమి కోనుగోలు చేశాను. ధరణిలో స్లాట్ బుక్ చేసుకున్నాను. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా కేవలం 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయింది. 10 రోజుల్లో మా ఇంటికి పాసు పుస్తకం వచ్చింది. ధరణి లేనప్పుడు పాసు పుస్తకాల కోసం నానా ఇబ్బంది పడ్డా. సీఎం కేసీఆర్ రైతుల కోసం దేవుడిల ధరణి ప్రవేశ పెట్టారు. సీఎం కేసీఆర్‌కు రైతులందరం రుణపడి ఉంటాం.

– బైకని విజయ్‌కుమార్, సంస్థాన్ నారాయణపురం

### ధరణి ఎత్తివేస్తామనడం సిగ్గుమాలిన చర్య



తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి భూసంరక్షణలో సాటిలేనిది. గత పాలకులు భూములను అన్యాక్రాంతం చేస్తుండేవారు. ధరణి రైతులకు భూమిపై పూర్తి హక్కును కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను ఎత్తివేస్తామనడం సిగ్గుమాలిన చర్య. సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటాడు. రైతుల భూములకు రక్షణ కల్పించి.. ఇబ్బందులు తొలగించేందుకే ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. అప్పటి కష్టాలు రాకుండా ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి. రైతులు కాంగ్రెస్ నమ్మి కష్టాలపాలు కావొద్దు. రైతులంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉంటారు.

– పుట్ట వీరేశ్‌యాదవ్, రైతు, తుక్కాపురం, భువనగిరి కలెక్టరేట్

### ధరణి లేకుంటే అధికారుల చుట్టూ తిరగాలి..



గతంలో కాంగ్రెస్ హాయాంలో భూమి పట్టా చేసుకోవాలంటే తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేవాళ్లం. సీఎం కేసీఆర్ రైతుల గురించి మంచి ఆలోచన చేసి ధరణి తీసుకొచ్చారు. దీంతో రైతులకు పట్టాలు చేసుకునేందుకు సులువైంది. నేడు ఒక రైతు మీద ఉన్న భూమి మరొకరికి పట్టా చేయాలంటే తాసీల్దార్ కార్యాలయంలో కేవలం 20 నిమిషాల్లోనే పట్టా అయితుంది. వెంటనే మ్యుటేషన్ అయ్యి పట్టా పాసుబుక్ చేతికి వస్తుంది. రూపాయి లంచం లేకుండా ఒక వేలి ముద్రతో పని అయిపోతుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయి.

– సంగి బాలరాజు, రైతు, వెల్మజాల, గుండాల